
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 311 | శనివారం 13 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# ఏపీలో ఐపీఎస్‌ల బదిలీ









- 14 జిల్లాలకు కొత్త ఎస్పీలు నియామకం
- తిరుపతి ఎస్పీగా సుబ్బరాయుడు ప్రకాశం జిల్లా ఎస్పీగా హర్షవర్ధన్ రాజు నెల్లూరు ఎస్పీగా అజిత
- అన్నమయ్య జిల్లా ఎస్పీగా ధీరజ్ సత్యసాయి జిల్లా ఎస్పీగా సతీష్ కుమార్
- ఉత్తర్వులు జారీ చేసిన డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 13):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్లను బదిలీ చేసిన సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పుడు జిల్లాల ఎస్పీలను బదిలీ చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా ఇంటలిజెన్స్ ద్వారా సమాచారం సేకరించి యువ ఐపీఎస్లలకు జిల్లాలను అప్పజెప్పారు ఈనెల 15వ తారీఖున రాష్ట్ర రాజధాని అమరావతిలో అన్ని జిల్లాల ఎస్పీలు కలెక్టర్లతో ప్రభుత్వ సంక్షేమంపై ప్రభుత్వ నిర్ణయాలపై సమావేశం నిర్వహించనున్నారు ఇందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు జిల్లా కలెక్టర్లు ఎస్పీలను బదిలీ చేశారు దాంతో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారులను కూడా బదిలీ చేశారు వచ్చేవారం మరి కొంతమంది సీనియర్ ఐపీఎస్ అధికారులను బదిలీ చేసే అవకాశం ఉంది ఇప్పటివరకు జిల్లాలలో పని చేసిన ఎస్పీలు వారి పనితీరు ఆధారంగా బదిలీలను చేసినట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది కొంతమందికి మళ్లీ జిల్లా ఎస్పీలుగా అవకాశం ఇచ్చారుఏపీలో 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమిస్తూ డీజీపీ హరీశ్‌కుమార్ శనివారం గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. 7 జిల్లాలకు కొత్త అధికారులను నియమించగా.. మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీ చేశారు. 12 జిల్లాల్లో ప్రస్తుతం ఉన్నవారినే ఎస్పీలుగా కొనసాగిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీగా రాహుల్ మీనా, బాపట్లకు ఉమామహేశ్వర్, కృష్ణా జిల్లాకు విద్యాసాగర్ నాయుడు, నెల్లూరుకు అజితా వేజెండ్ల, తిరుపతికి సుబ్బరాయుడు, అన్నమయ్యకు ధీరజ్ కునుగిలి, వైఎస్సార్ కడపకు నచికేత్, గుంటూరుకు వకుల్ జిందాల్, నంద్యాలకు సునీల్ షెరాన్, విజయనగరంకు ఏఆర్ దామోదర్, పల్నాడుకు డి.కృష్ణారావు, ప్రకాశం జిల్లాకు హర్షవర్ధన్ రాజును సత్యసాయి జిల్లా ఎస్పీగా సతీష్ కుమార్ ననియమించారు. రాబోవు రోజుల్లో మరికొంతమంది ఐపీఎస్ అధికారులు బదిలీ చేసే అవకాశం ఉంది ఇప్పుడు చాలామంది బదిలీ అయిన ఐపీఎస్ అధికారులకు ఇంకా పోస్టింగ్ ఇవ్వకపోవడంతో మరొకసారి వచ్చేవారం భారీ ఎత్తున ఐపిఎస్ అధికారులు బదిలీలు - మిగతా 2లో

# గండికోటకు అవార్డు

## పురస్కారం అందుకున్న ఏపీ పర్యాటక ప్రతినిధి పద్మారాణి




**(అంకుశం ప్రతినిధి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13):**

దేశంలోని ప్రముఖ ట్రావెల్ ట్రేడ్ షో అయిన బిజినెస్ లేజర్ ట్రావెల్ అండ్ మైస్ ఎగ్జిబిషన్–2025లో ఆంధ్రప్రదేశ్ టూరిజం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఏపీలోని గండికోటకు 'మోస్ట్ ప్రామిసింగ్ న్యూ డెస్టినేషన్' అవార్డు రావడం రాష్ట్రస్థాయిని పెంచింది. వివరాల్లోకి వెళ్తే సెప్టెంబర్ 11 నుండి 13 వరకు న్యూఢిల్లీలోని యశోభూమిలో ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఎగ్జిబిషన్‌లో ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం సత్తా చాటింది. వ్యాపారం, విశ్రాంతి ప్రయాణం పర్యాటకంలో రాష్ట్రం తన ఉనికిని ప్రదర్శించింది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో వైవిధ్య ప్రదర్శనతో రాష్ట్రం తన విశాలమైన పర్యాటక అవకాశాలను అందంగా, ఆకర్షణీయంగా ప్రదర్శించి అవార్డు సాధించింది. ఈ అవార్డును ఏపీ టూరిజం అథారిటీకి చెందిన చీఫ్ మార్కెటింగ్ అధికారిణి, కమ్యూనికేషన్ ఆఫీసర్ పద్మారాణి సీలా అందుకున్నారు. అదే విధంగా ఈవెంట్ ప్రాంగణంలో ఏర్పాటు - మిగతా 2లో




## ఓటరు సర్వేపై ఆదేశాలు.. మా అధికార పరిధిని అతిక్రమించడమే

- దేశవ్యాప్తంగా ఈ కసరత్తు చేపట్టేందుకు ఎన్నికల సంఘం సన్నద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్న వేళ కీలక పరిణామం
- దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్‌ను నిర్వహించాలని సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌కు వ్యతిరేకంగా ఎన్నికల కమిషన్ కౌంటర్ అఫిడవిట్ దాఖలు
- ప్రత్యేక ఓటరు సమగ్ర సర్వేను చేపట్టాలంటూ నిరంతరం ఆదేశాలు ఇవ్వడం.. తమ అధికార పరిధిని అతిక్రమించడమే అవుతుందంటూ ఈసీ వ్యాఖ్య



### ఫార్ములా ఈ-రేసు కేసులో

## కీలక పరిణామం

- ఫార్ములా ఈ-రేసు కేసులో ఏసీబీ నివేదిక విజిలెన్స్ కమిషన్ వద్దకు చేరింది
- మరో రెండు రోజుల్లో ఫైల్‌పై విజిలెన్స్ తుది నిర్ణయం తీసుకోనుంది
- అనంతరం, ప్రభుత్వానికి ఫార్ములా ఈ-రేసు కేసు తుది నివేదికను అందజేయనుంది

# ప్రజలతో ఫ్రెండ్లీగా ఉండండి.. అసాంఘిక శక్తులు భయపడాలి

- రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి
- వివేకా హత్య, సింగయ్య మృతి కేస్ స్టడీలుగా చూడండి
- జిల్లా ఎస్పీలకు సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 13)**

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ తనకు అత్యంత ప్రాధాన్యమైన అంశమని.... ఈ విషయంలో రాజీ అనేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. లా అండ్ ఆర్డర్ బాగుంటేనే పెట్టుబడులు వస్తాయి. ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి. రాష్ట్ర గ్రోత్ రేట్ పెరుగుతుంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇదే నా విధానం అని సీఎం అన్నారు. జిల్లాల ఎస్పీల బదిలీ నేపథ్యంలో వారితో సీఎం సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలు సహా పలు అంశాలపై ఎస్పీలకు దిశా నిర్ధేశం చేశారు. కొందరు ఎస్పీలు నేరుగా సమావేశానికి హాజరు కాగా... మరికొన్ని జిల్లాల ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ "రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి. నేరాల తీరు మారింది. కొత్త తరహా నేరాలు... కొత్త తరహా నేరస్తులు వచ్చారు. ఈ విషయంలో పోలీసులు కూడా అప్ డేట్ కావాలి. అప్పుడే శాంతి భద్రతలను పటిష్టంగా కొనసాగించగలం." అని సీఎం అన్నారు. ఫ్యాక్షన్‌అణిచివేత కోసం మా పార్టీ ప్రజా ప్రతినిధులను కూడా అరెస్టు చేసిన సందర్భాలు రాయలసీమలో ఉన్నాయి. అంత కఠినంగా ఉండడం వల్లనే నాడు ఫ్యాక్షన్ ను దూరం చేయగలిగాం. ఫ్యాక్షన్ లో ప్రాణాలు కోల్పోయిన వారి పిల్లలను ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్‌లో చదివించాను. వారు మళ్లీ ఫ్యాక్షన్‌వైపు వెళ్లకుండా చర్యలు తీసుకున్నాను. ఒకప్పుడు రాజకీయ నాయకులు అవసరానికి రౌడీలను, క్రిమినల్స్‌ను వాడుకునే - మిగతా 2లో

# ఐజ్వాల్‌కు చారిత్రక దినం

**ఢిల్లీ:** మిజోరాం లోని ఐజ్వాల్ లో తొమ్మిది వేల కోట్ల రూపాయలతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐజ్వాల్ కు నేడు చారిత్రక దినం అని, రైల్వే మ్యాప్‌లో మిజోరాంలోని ఐజ్వాల్ కు స్థానం దొరికిందన్నారు. ఈశాన్య రాష్ట్రాలు భారత గ్రోత్ ఇంజన్లు అని మోదీ అభివర్ణించారు. ఈశాన్య రాష్ట్రాల ఆర్థిక కారిడార్ లో మిజోరం కీలక పాత్ర పోషిస్తున్నదన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారతదేశానిదేనని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈశాన్య ప్రాంతంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా, ప్రధాని మోదీ శనివారం ఉదయం ఐజ్వాల్ చేరుకున్నారు. అయితే భారీ వర్షం కారణంగా లెంగ్‌పుయ్ విమానాశ్రయం నుండి హెలికాప్టర్ ద్వారా ఐజ్వాల్‌లోని లమ్మువల్ గ్రౌండ్‌కు చేరుకోలేకపోయారు. తొలుత ప్రధాని మోదీ
సైరంగ్-ఆనంద్ విహార్ (ఢిల్లీ) రాజధాని ఎక్స్‌ప్రెస్ (వారానికి ఒకసారి), కోల్‌కతా-సైరాంగ్-కోల్‌కతా ఎక్స్‌ప్రెస్ (వారానికి ఒకసారి), గౌహతి-సైరాంగ్-గువహతి ఎక్స్‌ప్రెస్ (రోజువారీ) మూడు రైళ్లకు ఆయన పచ్చజెండా ఊపి ప్రారంభించారు. వర్చువల్‌గా ప్రసంగించిన ప్రధాని మోదీ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమం అయినా, జాతి నిర్మాణం అయినా, మిజోరాం ప్రజలు ఎల్లప్పుడూ సహకరించడంలో ముందున్నారన్నారు. త్యాగం సేవ, ధైర్యం, కరుణ ఈ విలువలు మిజో సమాజానికి కేంద్రంగా నిలిచివున్నయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ రోజు, మిజోరం భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. ఇది దేశానికి.. ముఖ్యంగా మిజోరం ప్రజలకు ఒక చారిత్రాత్మక రోజు. నేటి నుండి, ఐజ్వాల్ భారతదేశ రైల్వే పటంలో ఉంటుంది. కొన్నేళ్ల క్రితం, ఐజ్వాల్ రైల్వే లైన్‌కు పునాది వేసే అవకాశం తనకు లభించిందని ఈ రోజు దానిని దేశ ప్రజలకు గర్వంగా అంకితం చేస్తున్నానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మా ఇంజనీర్ల నైపుణ్యాలు, మా కార్మికుల స్ఫూర్తి దీనిని సాధ్యం చేశాయని ప్రధాని వారిని కొనియాడారు. ఈ కొత్త రైలు నెట్‌వర్క్ ప్రారంభమైన తర్వాత, మిజోరాంలోని రైతులు, వ్యాపారులు దేశవ్యాప్తంగా మరిన్ని మార్కెట్‌లను చేరుకోగలవని, విద్య ఆరోగ్య సంరక్షణ కోసం మరిన్ని ఎంపికలను పొందగలరన్నారు. ఈ నూతన రైల్వే లైను పర్యాటకం, రవాణా, ఆతిథ్య రంగాలలో మరిన్ని ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని ఆయన అన్నారు.

**మణిపూర్ సభలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు.. కాంగ్రెస్ సెటైర్లు**



తెగల మధ్య ఘర్షణలు.. తదనంతరం చెలరేగిన హింసతో చీకట్లో ఉండిపోయిన మణిపూర్‌ని ఇప్పుడు శాంతి-అభివృద్ధి అనే కొత్త ఉదయం తడుతోందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రపతి పాలనలో ఉన్న ఆ రాష్ట్రంలో శనివారం ఆయన పర్యటించారు. వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థానం చేసిన అనంతరం.. చురాచంద్‌పూర్ పీస్ గ్రౌండ్ వేదికగా మోదీ ప్రసంగించారు. మణిపూర్ ఆశల భూమి. గతంలో హింస అనే చీకటి ఈ అందమైన ప్రాంతాన్ని కమ్మేసింది. కానీ ఇప్పుడు నమ్మకం, శాంతి, అభివృద్ధి అనే కొత్త వేకువ రాబోతోంది. హింసతో ఎవరికీ లాభం ఉండదు. మీ పిల్లల భవిష్యత్తు కోసం శాంతిని ఎంచుకోండి. శాంతి ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని గుర్తించండి.. ఇవాళ ఇంఫాల్‌లో కొత్త విమానాశ్రయం, జిరిబాం-ఇంఫాల్ రైల్వే ప్రాజెక్టు, మెడికల్ కాలేజీలు, మహిళా హాస్టళ్లు, ఐటీ పార్కులు వంటి వేల కోట్ల రూపాయాల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించాం. మణిపూర్‌లో 60,000 పక్కా ఇళ్లు నిర్మించాం. 3.5 లక్షల ఇళ్లకు త్రాగునీటి సరఫరా అందిస్తున్నాం. మణిపూర్ అంతటా పక్కా ఇళ్లు నిర్మించాలన్నది మా అభిమతం. కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ మణిపూర్ ప్రజలతోనే ఉంటుంది. గతంలో ఢిల్లీ నుంచి నిర్ణయాలు మణిపూర్‌కు రావడానికి నెలలు, సంవత్సరాలు పట్టేవి. ఓటు బ్యాంకు రాజకీయాలు ఈశాన్య భారతాన్ని ఇబ్బంది పెట్టాయి. కానీ గత 11 ఏళ్లుగా.. ఇక్కడి ఎన్నో సంక్షోభాలు పరిష్కారానికి నోచుకున్నాయి. ఇప్పుడున్న ప్రభుత్వంతో నిర్ణయాలు అమలు కావడానికి ఎంతో సమయం పట్టదు. మీరు కలలు కనండి. మేము వాటిని నెరవేర్చేందుకు కృషి చేస్తాం. భారత్ త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించబోతోంది. అభివృద్ధిలో మణిపూర్ దేశంతో పాటు ముందుకు సాగుతుంది" అని అన్నారాయన. మోదీ ఇవాళ రూ.8,500 కోట్ల విలువ చేసే అభివృద్ధి పనులకు మణిపూర్‌లో శంకుస్థాపన చేశారు. ఇంఫాల్‌కు కొత్త ఎయిర్‌పోర్ట్, కొత్త హైవేలు, రైలు-రోడ్డు మార్గం అనుసంధానం, జిరిబమ్ ఇంఫాల్ మధ్య రైల్వే ప్రాజెక్టు, మెడికల్ కాలేజీలు ఉన్నాయి. ఈ కార్యక్రమం కంటే ముందు..

చురాచంద్‌పూర్‌లో హింసాత్మక ఘటనల కారణంగా నిరాశ్రయులైన వారిని కలిసి ప్రధాని మోదీ మాట్లాడారు. ఆ సమయంలో వాళ్లకు ఆయన ధైర్యం చెప్పినట్లు తెలుస్తోంది. రిజర్వేషన్లు, హక్కుల విషయంలో మైతేయి, కుకీ తెగల మధ్య 2023 మే నెలలో ఘర్షణలు మొదలై.. ఆ అల్లర్లలో హింస ప్రజ్వరిల్లింది. ఆ ఘర్షణల్లో 250 మంది దాకా మరణించారు. వేలాది మంది(60 వేల మందికిపైనే) నిరాశ్రయులయ్యారు. అప్పటి నుంచి అక్కడ ఇంటర్నెట్ సేవలపై ఆంక్షల కారణంగా.. బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఈ నేపథ్యంతో.. వేల మంది ఇంకా తమ ఇళ్లకు చేరకుండా క్యాంపుల్లోనే బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఈ క్రమంలోనే బీరెన్ సింగ్ ఈ ఏడాది ఫిబ్రవరిలో తన సీఎం పదవికి రాజీనామా చేశారు. అప్పటి నుంచి అక్కడ రాష్ట్రపతి పాలన కొనసాగుతోంది. ఇదిలా ఉంటే.. గతంలో.. మోదీ 2014లో ప్రధాని అయిన తర్వాత 2018లో ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌ను తొలిసారి సందర్శించారు. ఆ సమయంలో ఇంఫాల్ నగరంలో జరిగిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే, 2022లో కూడా ఆయన మణిపూర్‌కు వర్చువల్ రూపంలో అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం కోసం ప్రసంగించారు. హింసాత్మక ఘర్షణల తర్వాత మోదీ ఇక్కడ పర్యటించడం ఇవాళే తొలిసారి(29 నెలల తర్వాత). 2023 జూలై 20న, హింసపై తొలిసారి పార్లమెంటులో మాట్లాడారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు విమర్శలు ఎక్కు పెట్టాయి. మోదీ పర్యటన.. మణిపూర్ ప్రజలను అవమానించడమే అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు.

**చురాచాంద్ పూర్ సభలో ప్రధాని మోదీ శాంతి సందేశం**

ప్రధాని మోదీ మణిపూర్ పర్యటన పెద్ద విషయమేమీ కాదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. మణిపూర్ చాలా కాలంగా సమస్యల్లో ఉంది. ఇప్పుడు ప్రధాని అక్కడికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అది పెద్ద విషయం కాదు. ప్రస్తుతం దేశంలో అసలు సమస్య 'ఓటు దొంగతనం' అని పేర్కొన్నారాయన. ఇక.. మన ప్రధానుల సంప్రదాయం ఇది కాదంటూ మోదీ మణిపుర్ పర్యటనపై ప్రియాంక గాంధీ వాద్రా విమర్శలు గుప్పించారు. "రెండేళ్ల తర్వాత బాధితులను పరామర్శించడానికి వెళ్లడం బాధాకరం. ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడకు వెళ్లే వాళ్లు. స్వాతంత్ర్యం నుంచి అందరూ ప్రధానులు ఇదే సంప్రదాయాన్ని పాటిస్తున్నారు. ప్రధాని మోదీ మాత్రం రెండేళ్లు ఆలస్యంగా దాన్ని పాటిస్తున్నారు అంటూ ఆమె ఎద్దేవా చేశారు.

# ఓటరు సర్వేపై ఆదేశాలు.. మా అధికార పరిధిని అతిక్రమించడమే

**ఇంటర్నెట్ డెస్క్:** బిహార్‌లో ఎన్నికల కమిషన్ ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా ఈ కసరత్తు చేపట్టేందుకు ఎన్నికల సంఘం సన్నద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్‌ను నిర్వహించాలని సుప్రీంకోర్టు లో దాఖలైన పిటిషన్‌కు వ్యతిరేకంగా ఎన్నికల కమిషన్ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. రాజ్యాంగానికి అనుగుణంగా ఎన్నికల జాబితా సవరణ, ఎన్నికల ప్రక్రియను చేపట్టే ప్రత్యేక అధికారం తమకు ఉందని ఈసీ పేర్కొంది.
అలాంటప్పుడు దేశవ్యాప్తంగా ప్రత్యేక ఓటరు సమగ్ర సర్వేను చేపట్టాలంటూ నిరంతరం ఆదేశాలు ఇవ్వడం.. తమ అధికార పరిధిని అతిక్రమించడమే అవుతుందంటూ ఈసీ వ్యాఖ్యానించింది. ప్రతి సాధారణ, శాసనసభ ఎన్నికలకు ముందు అక్కడ ఉన్న ఓటర్ల జాబితాలలోని ఖాళీలను భర్తీ చేయాల్సిన బాధ్యత తమకు ఉంటుందని.. అందువల్లే బిహార్ ఎన్నికలకు ముందు ప్రత్యేక సమగ్ర సవరణను నిర్వహించామని సుప్రీంకు తెలిపింది. ఓటర్ల జాబితా స్వచ్ఛత,




సమగ్రతను కాపాడుకోవడం తన చట్టబద్ధమైన బాధ్యత అని.. ప్రస్తుతం తాము అదే నిర్వహిస్తున్నామని స్పష్టం చేసింది.
బిహార్‌లో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణను సవాల్ చేస్తూ దాఖలైన 10కి పైగా పిటిషన్లను ఈనెల 10న సుప్రీంకోర్టు విచారించింది. ఈ ప్రక్రియను చేపట్టే రాజ్యాంగబద్ధమైన అధికారం ఈసీకి ఉందని స్పష్టంచేసింది. అయితే, ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్న తరుణంలో దీన్ని చేపట్టడం సమర్థనీయం కాదని అభిప్రాయపడింది. అదే సమయంలో దీనిపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఆ ప్రక్రియను కొనసాగించవచ్చని చెబుతూనే.. ఓటర్ల గుర్తింపునకు పరిశీలించే పత్రాల జాబితాలో ఆధార్, రేషన్, ఓటరు ఐడీ కార్డునూ చేర్చాలని ఈసీకి సూచించింది. బిహార్ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహిస్తామని ఈసీ ఇప్పటికే పేర్కొన్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఈ ఏడాది చివర్లోనే ఈసీ ఈ ప్రక్రియ ప్రారంభించే సూచనలు కన్పిస్తున్నాయి. అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు (%జుజ%'%ం రా×=%) ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. కాగా బిహార్‌లో ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఈసీ (%జుశ్రీవష్ఱశీఅ జశీఎఎఱంంఱశీఅ%) ఈ ప్రక్రియ నిర్వహించడంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో తమపై దాఖలైన పిటిషన్‌లపై ఎన్నికల అధికారులు కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు.

# గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు.. 65 మంది మృతి

హమాస్ అంతమే లక్ష్యంగా గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులకు పాల్పడుతోంది. డ్రోన్లు, వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. తాజాగా శుక్రవారం కూడా గాజాలోని పలు ప్రాంతాలపై ఐడీఎఫ్ దళాలు విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో 60 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. గాజా నగరంలోని ఉత్తర ప్రాంతంపై ఐడీఎఫ్ కాల్పులు జరిపింది. ఈ దాడిలో 65 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన 14 మంది ఉన్నట్లు వైద్య వర్గాలు తెలిపాయి. గాజా నగరంలో అట్ ట్వామ్ ప్రాంతంలోని ఇంటిపై జరిపిన దాడిలో వారంతా మరణించినట్లు పేర్కొన్నాయి. అయితే, ఈ దాడులను పాలస్తీనా గ్రూప్ హమాస్ ఖండించింది. పౌరులను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ఇజ్రాయెల్ యుద్ధ నేరాలకు పాల్పడుతోందని ఆరోపించింది. ఇలాంటి చర్యలు అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది. హమాస్, ఇజ్రాయెల్ దాడులు రెండేండ్లుగా కొనసాగుతూనే ఉన్నాయి. 2023, అక్టోబర్ 7న ఇజ్రాయెల్ సరిహద్దుల్లోని హమాస్ దాడికి పాల్పడింది. దీంతో 1200 మంది ఇజ్రాయెల్ పౌరులు చనిపోయారు. మరో 251 మందిని బందీలుగా హమాస్ పట్టుకెళ్లింది. ప్రతిగా గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులకు పాల్పడుతున్నది. హమాస్ తుదముట్టించే వరకు గాజాపై దాడులు చేస్తామంటూ ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఇందులో భాగంగా గాజా



స్ట్రిప్‌పై భీకర దాడులు చేపడుతోంది. ఇక ఈ దాడుల్లో ఇప్పటివరకు 64 వేల మందికిపైగా పాలస్తీనియన్లు మృతిచెందారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి 64,231 మంది పాలస్తీనియన్లు మరణించినట్లు గాజా ఆరోగ్య శాఖ వెల్లడించింది. మరో 400 మందికిపైగా ఆచూకీలేకుండా పోయారని తెలిపింది. మృతుల్లో సగానికిపైగా మహిళలు, చిన్నారులు ఉన్నారని పేర్కొంది.

## ఏపీలో ఐపీఎస్‌ల బదిలీ

-మొదటిపేజీ తరువాయి

జరుగుతాయని సీనియర్ ఐపిఎస్ అధికారి అంకుశంతో అన్నారు పనితీరు ఆధారంగానే బదిలీలు జరిగాయని జిల్లాలలో గట్టిగా పనిచేసి శాంతి భద్రతలు పరిరక్షణలో శక్తివంచను లేకుండా కృషి చేసిన అధికారులకు మళ్లీ జిల్లాలకు పంపించామని సీనియర్ ఐపీఎస్ అంకుశంతో అన్నారు ఇందులో ఎటువంటి రాజకీయ జోక్యం లేదని పనితీరు ఆధారంగానే అధికారులను బదిలీ చేయడం జరిగిందని రాబోవు రోజుల్లో కూడా ఇదే విధంగా బదిలీలు ఉంటాయని అన్నారు

## ప్రజలతో ఫ్రెండ్లీగా ఉండండి.. అసాంఘీక శక్తులు భయప్రడాలి

-మొదటిపేజీ తరువాయి

వాళ్లు. అయితే నేడు రాజకీయాల ముసుగులో నేరాలు చేస్తున్నారు. పాలిటిక్స్‌ను క్రిమినలైజ్ చేశారు. వివేకా హత్య విషయంలో ఏం జరిగిందో ప్రతి పోలీసు అధికారి స్టడీ చేయాలి. ఒక దారుణ హత్యను గుండెపోటు అన్నారు... తరువాత హత్య అన్నారు... తరవాత నాపై నెట్టారు... సీబీఐ కావాలి అన్నారు...తర్వాత వద్దు అన్నారు... ఇలా ఒక్కటి కాదు... దేశంలో మరే కేసులోనూ ఇన్ని మలుపులు ఉండవు. పోలీసు అధికారులకు ఇదొక పెద్ద కేస్ స్టడీ. ఇదొక్కటే కాదు... మొన్న మన ప్రభుత్వంలో సింగయ్య మతి ఉదంతాన్ని గమనించే ఉంటారు. వాళ్ల కారు కింద పడి వాళ్ల కార్యకర్త చనిపోతే కూడా పట్టించుకోలేదు. దాన్ని దాచి పెట్టారు. రెండు రోజుల తరువాత వీడియో బయటపడకపోతే ఘటన ఎలా జరిగిందో కూడా తెలిసేది కాదు. ఈ విషయంలో పోలీసు అధికారులు తప్పుడు ప్రచారాన్ని నమ్మారు. చివరికి విషయం బయటపడ్డాక... కార్యకర్తపై కారు ఎక్కించిన పార్టీ నేతలే బాధిత కుటుంబంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడించారు. అంబులెన్స్ లో ఏదో జరిగిందని చెప్పే ప్రయత్నం చేశారు. అంటే వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీరు అర్థం చేసుకోవాలి. అలాంటి వాళ్లు ఉన్న రోజుల్లో మనం ప్రభుత్వాలు నడుపుతున్నామనేది మీరంతా గుర్తుంచుకోవాలి." అని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రం బాగుంటే మనం అంతా బాగుంటాం. ఈ క్రమంలో అత్యంత ముఖ్యమైనది లా అండ్ ఆర్డర్. అందుకే సుదీర్ఘ కసరత్తు తరువాత అన్ని అంశాలు చూసి మీకు అవకాశం ఇచ్చాను. ప్రూవ్ చేసుకోండి. బెస్ట్ ఫెర్ఫామెన్స్ చూపించండి. ఆల్ ది బెస్ట్.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## గండికోటకు అవార్డు

-మొదటిపేజీ తరువాయి

చేసిన ఆంధ్రప్రదేశ్ స్టాల్ వద్ద పర్యాటక ప్రొఫెషనల్స్‌కు రాష్ట్రంలోని విభిన్న ఆకర్షణలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా వారసత్వ ప్రదేశాలు, సముద్రతీర పర్యాటక గమ్యస్థానాలు, గ్రామీణ పర్యాటకం, పర్యావరణ పర్యాటక ఆవిష్కరణల ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శన రాష్ట్రాన్ని ఆఫ్బీట్, సస్టెయినబుల్ మరియు అనుభవాత్మక పర్యాటక గమ్యస్థానంగా స్థిరపరచిందనడంలో అతిశయోక్తి లేదు. 'భారతదేశపు గ్రాండ్ కేనియన్'గా గుర్తింపు పొందిన ఏపీ లోని గండికోటకు భారత ప్రభుత్వం పర్యాటక మంత్రిత్వ శాఖ మద్దతుతో నిర్వహించిన 'రెస్పాన్సిబుల్ టూరిజం అవార్డ్స్'లో 'మోస్ట్ ప్రామిసింగ్ న్యూ డెస్టినేషన్ అవార్డు' లభించింది. ఈ అవార్డు గండికోటకు వరించడం ద్వారా అడ్వెంచర్ టూరిజం ఇష్టపడే పర్యాటకులకు ఉత్సాహం ఇస్తోంది. బీఎల్టీఎమ్ 2025లో, ఆంధ్రప్రదేశ్ టూరిజం ప్రతినిధులు ఆ2ఆ స్పీడ్ నెట్‌వర్కింగ్ సెషన్లలో పాల్గొన్నారు. తద్వారా శ్రీలంక, ఇజ్రాయెల్, సెయింట్ పీటర్స్‌బర్గ్, నార్తర్న్ యూరోప్ నుండి వచ్చిన కార్పొరేట్ బయ్యర్లు, మైస్ ప్లానర్లు, టూర్ ఆపరేటర్లు, డెస్టినేషన్ మేనేజ్మెంట్ కంపెనీలు, హాస్పిటాలిటీ బ్రాండ్స్, అంతర్జాతీయ టూరిజం బోర్డులతో పరస్పర విశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, కొత్త మైత్రీ సంబంధాలను నెలకొల్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నం, గండికోట, సూర్యలంక బీచ్ తదితర ప్రదేశాల ద్వారా ప్రపంచ స్థాయి మైస్ సదుపాయాలను అభివద్ధి చేయాలని సంకల్పించింది. మొత్తంగా కాన్ఫరెన్స్‌లు, కార్పొరేట్ ఈవెంట్లు, ప్రోత్సాహక ప్యాకేజీలు వంటి వాటి ద్వారా మైస్ టూరిజం విభాగంలో అగ్రగామిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశంలో కేవలం బిజినెస్ మరియు మైస్ పర్యాటకంపై దష్టి సారించిన ప్రధాన ట్రేడ్ షో అయిన ఈవెంట్‌లో 500కిపైగా ఎగ్జిబిటర్లు, 15,000కిపైగా ప్రీ%-%క్వాలిఫైడ్ బయ్యర్లు పాల్గొన్నారు.ఫెయిర్‌ఫెస్ట్ మీడియా లిమిటెడ్ ఈ ఈవెంట్ నిర్వహించింది.. ఈ ట్రేడ్ షోలో పాల్గొనడం ద్వారా ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగ అవకాశాలను ప్రపంచానికి తెలిపినట్లు అయింది.

## మన ప్రధానుల సంప్రదాయం ఇది కాదు..

**ఇంటర్నెట్‌డెస్క్:** జాతుల మధ్య ఘర్షణ జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ మణిపుర్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన పర్యటనపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మణిపుర్‌లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్టకరమన్నారు. భారత్‌లోని ప్రధానమంత్రుల సంప్రదాయం ఇది కాదంటూ విమర్శించారు. ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడికి వెళ్తారన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అందరు ప్రధానులు ఇదే పాటించారని తెలిపారు. కానీ, మోదీ మాత్రం రెండేళ్ల తర్వాత దీన్ని పాటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఆయన ఇప్పటికే అక్కడ పర్యటించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఇక, మోదీ పర్యటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తీవ్ర విమర్శలు చేశారు. కాగా.. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో ఉన్న మోదీ మిజోరం రాజధాని ఆయిజోల్ కేంద్రంగా రూ.8,071 కోట్లతో కొత్తగా నిర్మించిన 51.38 కి.మీ. పొడవైన రైలు కారిడార్‌ను ప్రారంభించారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది.

## సొంతింటి కలను కాపాడేందుకు 'ఫండ్'

**ఇంటర్నెట్ డెస్క్:** పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్నీ పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. రియల్ డెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు ఓ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది.

**మౌన ప్రేక్షకుడిగా ఉండొద్దు..**

రెరాను 'కోరలు తీసిన పులి'గా మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, ట్రైబ్యునళ్లు, సమర్థమంతమైన యంత్రాంగం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పుడే వారి ఆదేశాలు వేగంగా, కచ్చితంగా అమలు అవుతాయని అభిప్రాయపడింది. ఈ విషయంలో ప్రభుత్వం మౌనప్రేక్షకుడిగా ఉండకూడదని హితవు పలికింది. గృహ కొనుగోలుదారులు, ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేసింది. నిలిచిపోయిన ప్రాజెక్టులను గుర్తించి, స్వాధీనం చేసుకునేందుకు నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ లేదా సంబంధిత భాగస్వామ్య పక్షాలతో ఓ సంస్థను ఏర్పాటు చేయడాన్ని పరిశీలించాలని సూచించింది.

## ఢిల్లీలో కలకలం.. తాజ్ ప్యాలెస్ హెూటల్‌కు బాంబు బెదిరింపు

బాంబు బెదిరింపు మెయిల్స్ గత రెండు రోజులుగా కలకలం రేపుతున్నాయి. శుక్రవారం ఉదయం ఢిల్లీ హైకోర్టుకు గుర్తు తెలియని వ్యక్తులు బాంబు బెదిరింపు మెయిల్ చేశారు. ఆ ఘటనను మరువక ముందే మధ్యాహ్నం బాంబే హైకోర్టుకు కూడా అదే తరహా మెయిల్ వచ్చింది. బాంబులతో కోర్టును పేల్చేస్తామని పేర్కొన్నారు.
కానీ పై రెండు ఘటనల్లో కూడా అవి ఆకతాయిలు చేసిన బెదిరింపు మెయిల్‌లు అని పోలీసుల విచారణలో తేలింది. భద్రతా సిబ్బంది బాంబ్ స్క్వాడ్స్‌తో తనిఖీలు నిర్వహించగా

# ప్రమాదకర రసాయనాలతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు - బయటకు పొక్కకుండా మీడియాకు తాయిలాలు





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 13:** అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలంలో గల ఒక కెమికల్ ఫ్యాక్టరీ నుండి వచ్చే వ్యర్థాలు, ప్రమాదకర రసాయనాలతో కూడిన వాయువులు గాలిలో కలిసి ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తున్నాయని ఆ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇండస్ట్రీ వలన ఆ ప్రాంత ప్రజలకు క్యాన్సర్ ముప్పు పొంచి ఉందని ఇప్పటికే కొంతమందిపై క్యాన్సర్ ప్రభావం పడిందని జోరుగా అనేక మాధ్యమాల్లో వార్తలు వెలువడిన సంగతి విదితమే. ప్రమాదకరమైన రసాయన వాయువులను ఫ్యాక్టరీలు గాలిలోకి విడుదల చేయడం వల్ల ప్రజలు శ్వాస కోశ సమస్యలతో బాధపడే అవకాశం ఉందని పలువురు ఆందోళన చెందుతున్నారు. అనుకోకుండా కెమికల్ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం జరిగితే విష వాయువుల విడుదలకు దారితీసి ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగే ప్రమాదం ఉందని ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఇటీవల ఈ కెమికల్ ఫ్యాక్టరీ పై తీవ్ర ఆరోపణలు రావడంతో తీవ్ర దుమారమే రేపింది. అప్పటినుండి ప్రజలు ఆందోళన చెందడం ఇంకా ఎక్కువైయ్యింది. అయితే ఇదంతా ఒక ఎత్తయితే ఈ ఫ్యాక్టరీ వెదజల్లే రసాయనాలతో క్యాన్సర్ వ్యాప్తి చెందుతుందని ఇటీవల కాలంలో పెద్ద వివాదం కూడా జరగడం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో వార్తలు హల్చల్ చేయడంతో ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ కి సంబంధించిన ఉద్యోగాధికారులు మీడియా ను మేనేజ్ చేసేందుకు రంగంలోకి దిగారనే వార్త సంచలనం సృష్టిస్తుంది.ఆ దిశగా శుక్రవారం అడుగులు వేసి కొందరు మీడియా ప్రతినిధులకు విందు తో పాటు, తాయిలాలు అందజేయడం జరిగిందనే వాస్తవం పై పలు గుసగుసలు వినిపిస్తున్నాయి.అయితే ఆ విందుకు వచ్చిన వారిలో కొందరు మీడియాతో సంబంధం లేని వాళ్ళు కూడా ఉన్నారనే అనుమానం పలువురు వ్యక్తం చేస్తున్నారు. మీడియా ప్రతినిధులు వాస్తవాలు బయట పెడతారా లేకా విందు, బహుమతులకు లొంగి వాస్తవాలను మరుగున పడేస్తారా అని ప్రశ్న ఇప్పుడు ఎదురవుతుంది. అనపర్తిలో ఇంకా చాలామంది అక్రిడేషన్, పత్రిక యాజమాన్యం ఇచ్చిన గుర్తింపు కార్డులు కలిగిన విలేకరులను చాలా మందిని పిలవకపోవడం ఆ ఫ్యాక్టరీ విడ్డూర చర్యపై కూడా కొందరు నిజమైన విలేకరులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసలు ఏ ప్రాతిపదికన కొంతమంది విలేకరులను, విలేకరులు కాని వారిని పిలిచి కొంతమందిని అవమానం పరచడం పట్ల పలు ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి.

# ప్రజలను మోసం చేయటంలో కూటమి ప్రభుత్వం సూపర్ హిట్..!

- సొసైటీల్లో దందా.. రైతుల హక్కులు మింగేసిన అవినీతి..!
- పైన గ్రామ సొసైటీ లో రూ.13 లక్షల రూపాయలు అవకతవకలు
- గతంలోనూ(2014-19) కోట్ల రూపాయల వరకు దందాలు
- ప్రశ్నిస్తే బెదిరింపులు, రౌడీయిజం
- రైతుల డబ్బు వెంటనే రికవరీ చేయాలి
- అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 13:** అనపర్తి నియోజకవర్గంలో అవినీతి మళ్లీ పెరగడం రైతులను తీవ్ర ఆవేదనకు గురి చేస్తోంది. పెదపూడి మండలం పైన గ్రామ సొసైటీ లో ఎరువుల సరఫరా పేరుతో 13 లక్షల రూపాయల పైచిలుకు అవకతవకలు జరిగాయి. యూరియా రైతులకు చేరకముందే,రైతులకు ఇచ్చేసాము అని లెక్కల్లో చూపించుకున్నారు.ఇంతటితో ఆగలేదు..! గతంలోనూ(2014-19) కోట్ల రూపాయల దందాలు జరిగాయి. "లోడింగ్%-%అన్‌లోడింగ్ చార్జీలు" పేరుతో రైతులపై బాకీ చూపించి వసూలు చేసిన డబ్బు సొసైటీ ఖర్చులుగా రాసేవారు.ప్రశ్నించిన వారిని బెదిరించి, గోదాములలో బంధించి భయపెట్టే రీతిలో రౌడీయిజం కూడా సాగుతోంది. "రైతుల హక్కులను మింగేస్తూ అవినీతి కొనసాగిస్తే ఎలా?" అని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఆ 13 లక్షలు రైతులు చెమటోడిస్తే వచ్చిన డబ్బు..! దాన్ని వెంటనే రికవరీ చేసి రైతులకే అందించాలి. బాధ్యుడైన గ్రామ సొసైటీ అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత

## మొత్తం 16మందికి రూ.10.72లక్షల చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సునీత





**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 13:** రాష్ట్రంలో కొత్త నిర్మించే మెడికల్ కళాశాలలను, ఎన్టీఆర్ వైద్య సేవల్ని ప్రైవేటు పరం చేస్తున్నారంటూ వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల్లోని మొత్తం 16మంది లబ్ధిదారులకు 10లక్షల 72వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు, ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మెడికల్ కళాశాలల పేరుతో హడావుడి చేశారన్నారు. కానీ ఏ ఒక్కటి నిర్మించకుండా.. కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఇప్పుడు పీపీపీ మోడల్లో మెడికల్ కళాశాలల నిర్మాణం చేపడితే ప్రైవేటు పరం చేస్తున్నారంటూ ప్రచారం మెదలు పెట్టారన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవల్ని ప్రజలకు మరింత దగ్గర చేసే విధంగా ప్రభుత్వం పని చేస్తుంటే దానిపై కూడా విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్టు చెప్పారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం ఎక్కడా రాజీ పడదని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు...

# అనారోగ్యంతో బాధపడుతున్న పెషెంట్స్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందచేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి.



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 13:** అనపర్తి మండలం రామవరం లో అనపర్తి నియోజకవర్గం సంబంధించి 15 మంది పెషెంట్స్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్య ఖర్చుల నిమిత్తం 10.96 లక్షల రూపాయలు చెక్స్ ను అందచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమం అనపర్తి నియోజకవర్గ, అనపర్తి, బిక్కవోలు, పెదపూడి, రంగంపేట మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ గా ఓ.ఆనంద్ బాధ్యతల స్వీకరణ





**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 13:** అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ గా ఓ.ఆనంద్ గారు శనివారం మధ్యాహ్నం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా కలెక్టరేట్ కు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ కు డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్ పూల మొక్కలను అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఛాంబర్ కు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ దేవుని పటానికి నమస్కరించారు. తదనంతరం నూతన జిల్లా కలెక్టర్ గా ఓ.ఆనంద్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆ తరువాత పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, పెన్న అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు ఆర్డీవోలు వసంత బాబు, శ్రీనివాస్, కేశవ నాయుడు, కలెక్టరేట్ సెక్షన్ల సుపరింటెండెంట్లు యుగేశ్వరి దేవి రియాజుద్దీన్, వసంతలత, వివిధ శాఖల జిల్లా అధికారులు పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కలెక్టర్ కు వీడ్కోలు పలికిన పరిటాల శ్రీరామ్

- ఏ సమస్య ఉన్నా వెంటనే స్పందించే వారన్న శ్రీరామ్



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 13:** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ గా పని చేసిన టి.ఎస్.చేతన్ సహకారాన్ని మరువలేమని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఆయన బదిలీపై వెళ్తున్న నేపథ్యంలో పుట్టపర్తిలోని క్యాంప్ కార్యాలయంలో శ్రీరామ్ కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సన్మానం చేశారు. ఏడాది కాలంపైగా ఆయన జిల్లాకు విశేష సేవలందించారన్నారు. ధర్మవరం నియోజకవర్గం విషయంలో ఏ సమస్య ఉందని చెప్పినా.. ఆయన వెంటనే స్పందించే వారన్నారు. చాలా సార్లు పలు సమస్యలు మీద కలిసినప్పుడు ఆయన పలుకరించే తీరు.. ప్రజా సమస్యలపై స్పందించే తీరు ఎంతో బాధ్యతగా ఉంటుందన్నారు. ప్రతి నిత్యం అందుబాటులో ఉండే కలెక్టర్ గా చేతన్ నిలుస్తారన్నారు. ఆయన అందించిన సహకారాన్ని ఎప్పటికీ మరువలేమన్నారు. అనంతరం శ్రీరామ్ కలెక్టర్ కు వీడ్కోలు పలికారు.

# విద్యతో పాటు విలువలు, సంస్కారం విద్యార్థి దశలో నేర్చుకోవాలి..




**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 13:** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ధర్మవరం శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులలో విలువలు పెంపొందించుటకు ప్రతిభ పాటవ పోటీలు.... వ్యాసరచన పోటీ అంశం:జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు విద్యార్థి దశలో ఆచరించదగిన విషయాలు మీ సొంతమాటలలో రాయండి? అని "రిషి విద్యాలయం " 6,7 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు 13.9.2025 తేదిన నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రతిభ కల్గిన విద్యార్థులకు ప్రథమ శ్రేణి :జి శాన్వి రెడ్డి (6వ తరగతి ), ద్వితీయశ్రేణి :సి. నిఖిల్ (7వ తరగతి ), తృతీయశ్రేణి :ఎస్ మోక్ష మాధవి (7వ తరగతి ), వారికి బహుమతులు మరియు సర్టిఫికెట్స్ రిషి విద్యాలయం ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్, డీన్ భాస్కర్ రెడ్డి చేతులు మీదుగా అందచేశారు.ఆమె మాట్లాడుతూ... విద్యతో పాటు విలువలు, సంస్కారం విద్యార్థి దశలో నేర్చుకోవాలి అని తెలుపుతూ...హర్షం తెలియజేసారు. అనంతరం సంస్థ సభ్యులకు శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో తల్లం నారాయణ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వైస్ ప్రెసిడెంట్ మంజునాథ్,సెక్రెటరీ కోనాపురం సాయిప్రసాద్,డైరెక్టర్ సోమేశ్వర్ రెడ్డి తెలుగు ఉపాధ్యాయుడు మారుతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అనంతను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

- సమన్వయంతో జిల్లాని ముందుకు నడిపించేందుకు కృషి చేస్తా..
- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





**అంకుశం ప్రతినిధి అనంతపురం, సెప్టెంబర్ 13 :** అనంతపురం జిల్లాను అన్ని రంగాల్లోనూ ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తామని నిత్యం అందరికీ అందుబాటులో ఉంటూ జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ ఓ ఆనంద్ అన్నారు అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ గా ఓ.ఆనంద్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా కలెక్టరేట్ కు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ కు డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్ పూల మొక్కలను అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఛాంబర్ కు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ దేవుని పటానికి నమస్కరించారు. తదనంతరం నూతన జిల్లా కలెక్టర్ గా ఓ.ఆనంద్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆ తరువాత పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, పెన్న అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు ఆర్డీవోలు వసంత బాబు, శ్రీనివాస్, కేశవ నాయుడు, డీఎల్డిఓ విజయలక్ష్మి, కలెక్టరేట్ సెక్షన్ల సుపరింటెండెంట్లు యుగేశ్వరి దేవి రియాజుద్దీన్, వసంతలత, వివిధ శాఖల జిల్లా అధికారులు పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

- ఈ సందర్భంగా పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు అనంతపురం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని, ఇందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతపురం చాలా చరిత్ర ఉన్న జిల్లా అని, ఇక్కడ రకరకాల సవాళ్లు ఉన్నాయని, రాయలసీమకు సంబంధించి కొంతవరకు నీటి, ఇతర సమస్యలు ఉంటాయని, ఇక్కడ హార్టికల్చర్, మైక్రో ఇరిగేషన్, తదితర రంగాల్లో మంచి పొటెన్షియల్ ఉంటుందని, ఇలాంటి విషయాలు అర్థం చేసుకున్న తర్వాత జిల్లాను ఏ మరింత ముందుకు తీసుకెళ్ళేలా కృషి చేస్తామన్నారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేయలేదని, రాయలసీమ జిల్లాల్లో మొదటిసారి పనిచేస్తున్నానని, జిల్లాని అర్థం చేసుకుని అందరిని సమన్వయం చేసి అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు.
- ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. నూతన జిల్లా కలెక్టర్ ని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

# సత్యసాయి జిల్లా రూప్ రేఖలు మారుస్తా

- ప్రభుత్వ సేవలను పారదర్శకంగా ముందుకు తీసుకెళ్తాం
- జిల్లా కలెక్టర్ గా ఏ. శ్యాం ప్రసాద్ పదవి బాధ్యతలు స్వీకరణ





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, సెప్టెంబర్ 13:-** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేసి జిల్లా రూపురేఖలే మార్చేస్తానని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారంతో ప్రభుత్వ సేవలను పారదర్శకంగా ముందుకు తీసుకెళ్లి జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో నూతనంగా జిల్లా కలెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను పలువురు అధికారులు, సిబ్బంది పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు.లిఈ సందర్భంగా కలిసిన మీడియా విలేకరులతో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ తాను పార్వతీపురం మన్యం జిల్లా నుండి కలెక్టర్ గా బదిలీ అయి శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించానన్నారు. సత్యసాయి జిల్లాతో తనకు అవినాభావ సంబంధం ఉందని, తన కుమార్తె విద్యాభ్యాసం కూడా ఇదే ప్రాంతంలో జరిగిందన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో రాబోయే వంద సంవత్సరాల శ్రీసత్య సాయిబాబా జన్మదినోత్సవ వేడుకలను కూడా విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. కర్ణాటక రాష్ట్రానికి సమీపంలో ఉండి వెనుకబడిన శ్రీసత్యసాయి జిల్లాను అన్ని విధాల ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. వ్యవసాయ ఆధారిత జిల్లా అయిన సత్య సాయి జిల్లాలో పారిశ్రామిక రంగానికి కూడా ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. జిల్లాలో పరిశుభ్రత, నీటి సరఫరా, విద్యుత్, జల సంరక్షణ, ఆరోగ్యము విద్య తదితర ప్రధానమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలియజేశారు.లిప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మరింత సమర్థంగా అమలు చేసి ప్రజలకు చేరవేయడమే తన ముఖ్య లక్ష్యంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు, అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తూ పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పనిచేస్తానని కలెక్టర్ తెలిపారు. ప్రతి పౌరుడికి అవసరమైన సేవలను త్వరితగతిన అందించేందుకు కృషి చేస్తామని, సేవాభావంతో, పారదర్శకంగా పని చేస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు.లిపదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులను, సిబ్బందిని పరిచయం చేసుకుని, పరిపాలనను సమర్థంగా నడిపేందుకు అందరూ సహకరించాలని సూచించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇంఛార్జి డిఆర్ఓ రామసుబ్బయ్య, ఆర్డీవోలు సువర్ణ, మహేష్, వివిఎస్ శర్మ, ఆనంద్ కుమార్, జిల్లా అధికారులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనంత క్రికెటర్ల అపురూప కలయిక


- 4 దశాబ్దాల క్రికెటర్లు ఒకే వేదికపై
- రాయలసీమ క్రికెట్ గ్రౌండ్ ను ప్రారంభించిన మంచో ఫెర్రర్
- భారత క్రికెటర్ అనూషను సన్మానించిన జిల్లా క్రికెట్ అసోసియేషన్













**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి అనంతపురం సెప్టెంబర్ 13 :**ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని అనంతపురం ఆర్డిటి క్రీడా మైదానంలో రాయలసీమ క్రికెట్ గ్రౌండ్ ను మ్యాంచో ఫెర్రర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలోని సీనియర్ క్రికెటర్లు ఒకే వేదికపై కలవడంతో అపూర్వమైన కలయిక చోటుచేసుకుంది రాయలసీమ క్రికెట్ గ్రౌండ్ ప్రారంభోత్సవం సందర్భంగా నాలుగు దశాబ్ధాల క్రికెటర్లు కలసి ఫ్రెండ్లీ మ్యాచ్లు ఆడారు. నేటి ఉదయం రాయలసీమ క్రికెట్ గ్రౌండ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మ్యాంచో ఫెర్రర్ పాల్గొని రాయలసీమ క్రికెట్ గ్రౌండ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం ఫాదర్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో శ్రీనాథ్ మచ్చ రామలింగారెడ్డి శ్రీధర్ భీమలింగారెడ్డి ప్రకాశ్ రెడ్డి పగడాల మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మ్యాంచో ఫెర్రర్ మాట్లాడుతూ ఆర్డిటి క్రీడా ప్రాంగణంలో మరొక అద్భుతమైన క్రికెట్ గ్రౌండ్ ను క్రికెటర్ల కోసం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, ఈ కాలం క్రికెటర్లకు ఇదొక చక్కని వేదికగా నిలుస్తుందని అన్నారు ఈ సందర్భంగా అనంతపురం నుంచి భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన అనూషను శాలువాతో సత్కరించి లక్ష రూపాయల చెక్ ను అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ బహుకరించి. ఈ కార్యక్రమంలో మచ్చ రామలింగారెడ్డి మచ్చా రామలింగారెడ్డి శ్రీనాథ్ శ్రీధర్ మోహన్ నరేంద్ర పవన్ కుమార్ రెడ్డి పగడాల మల్లికార్జున సీతారామరావు డి సురేష్ ప్రసాద్ రెడ్డి షాబుద్దీన్ ఫయాజ్ ప్రశాంత్ కుమార్ శివరాజ్ షబ్బీర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి కార్యదర్శి భీమ్లింగారెడ్డి భాస్కర్ కమలాకర్ నాయుడు సి వెంకటేష్ విజయరాజు శ్రీధర్ నూర్ మహమ్మద్ ప్రసన్న మదన్ రవీంద్రనాథ్ రావ్ మహిళా క్రికెటర్లు సాల్మ రాధిక అనిత కుమార్ బాబు వినోద్ కుమార్ సిరి నిరంజన్ సర్దార్ మురళీకృష్ణ పి.వి చంద్రమోహన్ రెడ్డి ఎస్ ఎల్ ఎన్ ప్రసాద్ తాడిపత్రి సుధీర్ రెడ్డి సాదిక్ శివ శ్రీనివాస్ రెడ్డి నజీర్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు ఉదయం మ్యాచ్ మాన్ఫేఫెరర్ బ్యాటింగ్ చేసి లాంచనంగా ప్రారంభించగా మధ్యాహ్నం మ్యాచ్ సీనియర్ క్రికెటర్లు శ్రీనాథ్ శ్రీధర్ పవన్ కుమార్ రెడ్డి ప్రారంభించారు అనంతరం శ్రీనాథ్ మాట్లాడుతూ క్రికెటర్లందరూ ఐకమత్యంగా ఉండాలని క్రికెట్ అభివృద్ధికి అందరూ కలసికట్టుగా ముందుకు పోదామని క్రికెట్ మన జిల్లాలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి సలహాలు సూచనలు క్రికెట్ కమిటీకి ఇవ్వాలని అందరూ క్రికెట్ అసోసియేషన్ లో భాగస్వాములు కావాలని అందరికీ అవకాశాలు కల్పిస్తామని సీనియర్ క్రికెటర్ శ్రీనాథ్ అన్నారు మన జిల్లా నుంచి ప్రతిభ ఉన్న క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించేందుకు క్రికెటర్లందరూ సిద్ధంగా ఉండాలని శ్రీనాథ్ సూచించారు

# అందరివాడు తోపుదుర్తి భాస్కర్ రెడ్డి







## - పార్టీలకు అతీతంగా నివాళులు

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 13:** దివంగత తోపుదుర్తి భాస్కర్ రెడ్డి గారు అందరివాడు. పార్టీలకు అతీతంగాప్రజాప్రతినిధులు, నాయకులు శనివారం నివాసం వద్దకు చేరుకొని తోపుదుర్తి భాస్కర్ రెడ్డి భౌతిక కాయానికి నివాళి అర్పించారు. మాజీ మంత్రులు రఘువీరా రెడ్డి, పల్లె రఘునాథ రెడ్డి, మాలగుండ్ల శంకర నారాయణ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, పుట్టపర్తి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి వరదరాజుల రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జేసీ ప్రభాకర్ రెడ్డి, కేతిరెడ్డి,పెద్దారెడ్డి, సిద్దారెడ్డి, మహాలక్ష్మి శ్రీనివాస్, తదితరులు హాజరై పూలమాల వేసి నివాళి అర్పించారు. తోపుదుర్తి భాస్కర్ రెడ్డి సతీమణి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తోపుదుర్తి కవిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆదివారం ఉదయం 8 గంటలకు ఇంటి వద్ద నుండి అంతిమయాత్ర ప్రారంభమవుతాదని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామానికి చేరుకొని వ్యవసాయ క్షేత్రంలో అంతక్రియలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# క్రికెటర్ ఎం.ఎస్.ఆర్. మూర్తి సేవలు చిరస్మరణీయం

- ఎం.ఎస్.ఆర్. మూర్తి మృతికి సంతాపం తెలిపిన ఏసీఏ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్, ఏసీఏ కార్యదర్శి రాజ్యసభ ఎంపి సానా సతీష్ బాబు

**అంకుశం ప్రతినిధి అమరావతి సెప్టెంబర్ 13:** తూర్పు గోదావరి జిల్లా కాకినాడకు చెందిన క్రికెటర్, లెఫ్ట్ హ్యాండ్ స్పిన్నర్ మాజీ ఆంధ్రా రంజీ క్రికెట్ ప్లేయర్ ఎం.ఎస్.ఆర్. మూర్తి (73) మృతి పై ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఏసీఏ కార్యదర్శి, రాజ్యసభ ఎంపి సానా సతీష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణం ఆంధ్రప్రదేశ్ క్రికెట్ రంగంలో తీరని లోటని ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్ లో నివాసం వుంటున్న ఎం.ఎస్.ఆర్. మూర్తి వయోభారం కారణంగా శుక్రవారం (sep 12th) మృతి చెందారు. ఎం.ఎస్.ఆర్. మూర్తి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని కోరుకుంటూ శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు ఏసీఏ తరపున ఏసీఏ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), రాజ్యసభ ఎంపి సానా సతీష్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేయటంతోపాటు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఎం.ఎస్.ఆర్. మూర్తి తను చదువుకునే సమయంలో హైదరాబాదు స్కూల్స్, సౌత్ జోన్ స్కూల్స్, హైదరాబాద్ జూనియర్స్ తరఫున మెరుగైన ప్రదర్శన చేసి, ప్రతిభను నిరూపించారన్నారు.. అనంతరం కాకినాడ



ఇంజనీరింగ్ కళాశాలలో చేరి, జేఎన్టియు కళాశాలలకు కెప్టెన్గా కొనసాగుతూ, సౌత్ జోన్ యూనివర్సిటీ జట్టును కూడా ప్రాతినిధ్యం వహించారని పేర్కొన్నారు. ఎం.ఎస్.ఆర్. మూర్తి ఇంజనీరింగ్ పూర్తి చేసిన తరువాత ఈసీఐఎల్ సంస్థలో ఉద్యోగం చేస్తూ , హైదరాబాదు లీగ్ మ్యాచ్లలో పాల్గొన్నారని తెలిపారు. ఆ తర్వాత ఆయన స్వంత వ్యాపారాన్ని ప్రారంభించి, క్రికెట్ కు అంకితమై ఎనలేని సేవలు చేశారన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఆంధ్రా రంజీ మ్యాచ్ లో అగ్రశ్రేణి ఆటగాడిగా మంచి గుర్తింపు పొందిన ఎం.ఎస్.ఆర్. మూర్తి నేటితరం క్రీడాకారులకు ఆదర్శమన్నారు.

# తిరుమలలోని పలు ప్రాంతాల్లో టీటీడీ ఈవో ఆకస్మిక తనిఖీలు

**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 13:** తిరుమలలోని పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా కమాండ్ కంట్రోల్ రూమ్ ను పరిశీలించిన ఆయన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి భక్తులకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. రోజు రోజుకూ మారుతున్న టెక్నాలజీని అనుసరించి నూతన సాఫ్ట్వేర్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని సూచించారు.తిరుమలలో మిస్సింగ్ పర్సన్స్ గుర్తించే ప్రక్రియ మరింత వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తిరుమలలోని ప్రతి అంగుళాన్ని మానిటర్ చేయగల విధంగా సిబ్బందిని నియమించి కమాండ్ కంట్రోల్ సెంటర్ సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. రియల్ టైమ్లో వ్యక్తుల గుర్తింపు, ఘటనలపై నిఘా కోసం ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను వినియోగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఈవో ఎల్ & టీ సిబ్బందితో కూడా టెక్నాలజీ వినియోగంపై చర్చించారు. అనంతరం ఈవో లగేజీ కౌంటర్ను పరిశీలించి భక్తులతో మాట్లాడారు. దర్శన టోకెన్ పొందిన సమయం, దర్శనం పూర్తైన సమయాలను వాకబు చేశారు. ఈ సందర్భంగా భక్తులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ శ్రీవారి దర్శనం టీటీడీ సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -2 కు చేరుకుని భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం, మహారాష్ట్రలోని నాందేడ్ ప్రాంతాలకు చెందిన శ్రీవారి సేవకులతో మాట్లాడారు. భక్తులకు శ్రీవారి సేవకులు అందిస్తున్న సేవల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీవారి సేవకులకు మరింత నాణ్యమైన శిక్షణ ఇచ్చి తద్వారా భక్తులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సీపీఆర్వో డాక్టర్ టి.రవికి సూచించారు. ఈ తనిఖీల్లో ఈవో వెంట సీవీఎస్వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో సోమన్నారాయణ, వీజీవోలు రామ్ కుమార్, సురేంద్ర, హెల్త్ ఆఫీసర్ డా. మధుసూదన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# సూపర్ సిక్స్ సభ ఎందుకు జరిగింది?

- ఈ సభ వలన ప్రజలకు జరిగిన మేలు ఏమిటి? చంద్రబాబు సమాధానం చెప్పాలి
- డా. పోతుల నాగరాజు డిమాండ్.




**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 13:**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు జరిగి 15 నెలలు పూర్తి అయిన సందర్భంగా ఎన్నికల వాగ్దానాలను అమలు చేసాం అని ఎప్పుడు జరగని విదంగా ఒక ముఖ్యమంత్రి అధికారం ను అడ్డు పెట్టుకొని ప్రజాధనం తో వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి తమ MLA లు, MP లు, MLC లు ఇతర పార్టీ సభ్యుల చేత భజన చేసే కార్యక్రమం కరువు ప్రాంతం మైన అనంతపురం లో జరిపినందుకు మిమ్మల్ని అభినందించాలా లేకపోతే మీ అధికార దాహం తో రాష్ట్ర ప్రజలు ఎదుర్కుంటు న్న సమస్యలు మీకు కనపడలేదా? అని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు పోతుల నాగరాజు మిమ్మల్ని ప్రశ్నిస్తూ ఈ సమస్య లకు సమాధానం చెప్పండి అని డిమాండ్ చేస్తున్నారు. మీరు సభ జరిపిన సమీపంలోనే టమోటా రైతు తమ పంటకు ధర లేక రోడ్ల మీద టమోటాలు టన్నులు కొద్ది పడివేసిన విషయం మీకు తెలియదా? అదేవిదంగా బత్తాయి రైతులు, అరటి రైతులు, బొప్పాయి రైతులు ధర లేక పెట్టిన పెట్టుబడి రాకుండా తీవ్రంగా నష్టం జరిగిన విషయం మీకు తెలియదా? మరి ఎక్కడ ఉంది రైతుకి సుఖం, మరి దేనికి అన్నదాత సుఖీభవ అని పెద్ద పెద్ద ప్రకటనలు, హోర్డింగ్ ఏర్పాటు చేశారు? సమాధానం చెప్పండి, ఇదే సందర్భంగా నిరుద్యోగులకు న్యాయం చేసాం, 16వేల కు పైన ఉపాధ్యాయ పోస్ట్ ల కోసం మేఘా DSC చేసాం అని చెప్పారు, మరి మీ పాలనలో రద్దు చేసిన పాఠశాలలు అక్కడ శాశ్వతంగా రద్దు అయినా ఉపాధ్యాయ పోస్ట్ లకు బాధ్యత ఎవరిది, అని పోతుల నాగరాజు నిలదీశారుమీ పాలనలో దాదపు 13 వేలకు పైన జగన్ రెడ్డి పాలనలో 11 వేలకు పైన ఉపాధ్యాయ పోస్ట్ ల రద్దు కు ఏం సమాధానం చెపుతారు, మీ ఇద్దరి స్వార్థం వల్ల మీకు అనుకూలంగా ఉండే కార్పొరేట్, వర్గ ప్రయోజనం కోసం, మీ ఇద్దరు సామాజిక వర్గం కోసం ప్రభుత్వ యూనివర్సిటీ లను నిర్వీర్యం చేసి అక్కడ ఖాళీ గా ఉన్న 5200 అధ్యాపకుల పోస్ట్ లను గత 11 సంవత్సరాలనుండి ఎందుకు భర్తీ చేయడం లేదు సమాధానం చెప్పండి? వైద్యం లేక, సరైన మంచి నీటి సరఫరా లేక రాజధాని ప్రాంతం లోనే పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయిన మీకు కనపడలేధా? అని పోతుల నాగరాజు అన్నారురాష్ట్ర ములు దళితుల మీద, గిరిజన బిడ్డ ల మీద, బలహీన వర్గాల మీద, మైనార్టీ ల మీద జరుగుతున్న దాడులు మీకు కనపడలేధా? మీ ప్రజా ప్రతినిధులు చేస్తున్న అక్రమాలు, అవినీతి, దౌర్జన్యం కనపడలేధా? మీ పాలన లో వేల కోట్ల విలువైన భూములను మీకు ఆర్థిక సహాయం చేసే వ్యక్తుల కు సంస్థ లకు ప్రజల భూముల ను అప్పగిస్తున్నారు,అని పోతుల నాగరాజు నిలదీశారు

# టీటీడీ బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం





**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 13:** టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యుడిగా దేవాదాయశాఖ సెక్రటరీ హరి జవహర్ లాల్, బోర్డు సభ్యులుగా శ్రీ సుదర్శన్ వేణు శనివారం శ్రీవారి ఆలయంలో ప్రమాణస్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అదనపు ఈవో అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో భాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అమరావతిపై జగన్ రివర్స్ డ్రామాలు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత




**అంకుశం ప్రతినిధి అమరావతి : సెప్టెంబర్ 13:** రాజధాని అమరావతిపై జగన్ రివర్స్ డ్రామాకు తెరతీశారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకుని అమరావతిపై మరో జగన్నాటకానికి తెర తీశాడన్నారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఏరు దాటాక తెప్ప తగలేసే రకం జగన్ దన్నారు. 2019 ఎన్నికల సమయంలో అమరావతే రాజధాని అని, తన నివాసం ఇక్కడే ఉందని ప్రజలను నమ్మబలికాడన్నారు. అధికారంలోకి రాగానే, మాట మార్చేసి మూడు రాజధానులంటూ మూడు ముక్కలాటకు తెర తీశాడన్నారు. అయిదేళ్లలో ఏ ఒక్క ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా, రాజధాని లేని రాష్ట్రానిగా ఏపీని భ్రష్టు పట్టించాదరన్నారు. అమరావతిని స్మశానమని, మునిగిపోయే ప్రాంతమని చులకన చేసి జగన్ సహా వైసీపీ నాయకులంతా మాట్లాడారన్నారు. ఆంధ్రుల చిరకాల కలయిన అమరావతి కోసం భూములిచ్చిన రైతులను, మహిళలను పెయిడ్ ఆర్టిస్టులంటూ హేళన చేశారన్నారు. వారిని నిర్బంధాలకు గురిచేస్తూ, పోలీసులతో కొట్టించారన్నారు. జగన్ అరాచక పాలనతో విసిగిపోయిన యావత్ ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఛీ కొట్టి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. నిన్నగాక మొన్న తన నీలి మీడియాలో అమరావతి వేశ్యల నగరమంటూ సభ్య సమాజం సిగ్గుపడేలా తప్పుడు మాటలు ఆడించారన్నారు. ఇన్ని విధాలా అమరావతిపై విషంకక్కిన జగన్..ఇపుడు రాజధానికి అనుకూలమంటూ చెప్పడం మరో జగన్నాటకానికి తెర తీయడమేనన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికిని కాపాడుకోడానికి జగన్ రెడ్డి ఆడుతున్న రివర్స్ డ్రామా అని మంత్రి సవిత మండిపడ్డారు. అయితే కాళ్లు పట్టుకోవడం, లేకుంటే జుట్టు పట్టుకోవడం జగన్ కు అలవాటేనన్నారు. జగన్ ఎన్ని రివర్స్ డ్రామాలు ఆడినా ప్రజలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, తమ కలల రాజధాని సాకారమవుతుందని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని మంత్రి సవిత స్పష్టం చేశారు.

# మావోయిస్టు సుజాతక్క జనజీవన స్రవంతిలోకి వచ్చారు.. రూ.25 లక్షల రివార్డు ఇస్తున్నాం: డీజీపీ




మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు, పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన ఎలియాస్ సుజాతక్క తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు.ఈ సందర్భంగా ఆమెకు లిమావోయిస్టు సుజాతక్క జనజీవన స్రవంతిలోకి వచ్చారు.. రూ.25 లక్షల రివార్డు ఇస్తున్నాం: డీజీపీ